RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 27 | పేజీలు : 4 | శుక్రవారం 31 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## రైతులకు శుభవార్త

- పీఎం-కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు
- 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు పథకం కొనసాగింపు
- ఐదేళ్ల కోసం రూ. 3.15 లక్షల కోట్ల కేటాయింపునకు ఆమోదం
- ఏటా రూ. 6,000 ఆర్థిక సాయం యథాతథంగా కొనసాగింపు

## పోటెత్తుతున్న గోదావరి..

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- భద్రాచలం వద్ద 48 అడుగులకు చేరుకున్న గోదావరి నీటి మట్టం
- నిండుకుండలా మారిన తెలంగాణలోని జలాశయాలు
- జలాశయాలకు వరద పెరుగుతుండటంతో అప్రమత్తమైన అధికారులు



# ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధం

- మోదీ జీ మీ కోసం ఎదురుచూస్తున్నాం: సీఎం చంద్రబాబు
- రేపు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- భారీ భద్రత.. 7,000 మంది పోలీసుల మోహరింపు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖద్వారంగా ఈ విమానాశ్రయం
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి**

"ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధమైంది... మోదీ జీ, మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నానికి ఇప్పుడు రెక్కలొచ్చాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటనపై ఫేస్ బుక్ వేదికగా చంద్రబాబు ఈ విధంగా స్పందించారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు (ఆగస్టు 1) లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్రకు మౌలిక వసతుల కల్పనలో ఇదొక కీలక ముందడుగు అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర

- మిగతా3లో



## భోగాపురం విమానాశ్రయం ఏపీకి మణిహారం

- జగన్‌పై పల్లా శ్రీనివాసరావు నిప్పులు
- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారన్న పల్లా
- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి 5 లక్షల మందిని రప్పిస్తామని వెల్లడి
- ఉత్తరాంధ్రకు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లు పోటెత్తుతాయని ధీమా

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి భోగాపురం అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఒక దివ్య మణిహారం లాంటిదని, ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్ గుర్తుంచుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమైన వేళ, రాష్ట్రంలో జరుగుతున్న ఈ భారీ అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. కేవలం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ఆటంకాలు సృష్టించే కుట్రతోనే ఆయన విశాఖ పర్యటనకు వచ్చారని ఆరోపించారు. రాజకీయ కుతంత్రాలతో రాష్ట్ర వికాసాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేసిన పల్లా... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని ప్రగతిదాయక సంస్కరణలకు శ్రీకారం చుట్టబోతోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును సకల జనులు వీక్షించేలా గాజువాక నుంచి 125, జిల్లావ్యాప్తంగా

- మిగతా3లో

## జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?

- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్
- ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు



ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని... యువతను 'క్రిమినల్ వేస్ట్' అని సంబోధించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారనే అక్కసుతోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలకు దిగారని ఆయన ఆరోపించారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. జెన్ జీ ఆకాంక్షలకు, భావాలకు వ్యతిరేకంగా పాలకులు వెళ్లడం సరికాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విద్యార్థులపై నిందలు వేయడం మాని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.




## భారత్‌లో 101 కోట్ల మందికి సామాజిక భద్రత

- దేశంలో 101 కోట్ల మందికి సామాజిక భద్రత కవరేజీ
- భారత్ విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన అంతర్జాతీయ కార్మిక సంస్థ
- ఈఎస్ఐ, ఈపీఎఫ్ఓలలో త్వరలో కీలక సంస్కరణలు
- కార్మికుల సంక్షేమం, వ్యాపార సౌలభ్యం రెండూ ముఖ్యమన్న కేంద్రం
- 1శాతం జీడీపీ వృద్ధితో 1.11శాతం ఉపాధి పెరుగుదల

## టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలి



**హైదరాబాద్:**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు ఆ సంస్థ బాధ్యత తీసుకోవాలన్నారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో 'శక్తి' కార్యక్రమాలపై సీఎం సమీక్ష నిర్వహించారు.

నూతన ఆవిష్కరణల కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. స్కిల్ యూనివర్సిటీలో విదేశీ భాషలు నేర్పేందుకు ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించాలని చెప్పారు. ఏటీసీల్లో విద్యుత్ వాహనాలు, డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సులు ప్రవేశ పెట్టాలన్నారు. డిమాండ్‌కు తగినట్లుగా నర్సింగ్ కళాశాలలకు అనుమతి ఇవ్వాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం 31 జూలై 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# ఈవీఎంలపై నిఘా నిరంతరం ఉండాలి!

ధర్మవరంలో....ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్.





**ధర్మవరం, జూలై ,31: సీమ వార్త సాయంత్రం.** ధర్మవరం మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం తహసీల్దార్ దేవరాజు,మరియు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కర్తవ్యం చేయండి!



**పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆర్మూర్ రిజర్వ్ పోలీసులకు ఎస్పీ దిశ నిర్దేశం.**

**మీ ఆరోగ్యమే ఉద్యోగానికి బలం... శారీరక దృఢత్వాన్ని పెంచుకోండి.**

**క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి...జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్**

**పుట్టపర్తి జులై 31 సీమ వార్త సాయంత్రం.**



ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతగా తమ యొక్క విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఏఆర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ఆర్మ్ద్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బంది వారి విధుల నిర్వహణ, క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ, ఎస్కార్ట్ డ్యూటీలు, పరేడ్ నిర్వహణతో పాటు రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏఆర్ సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. విధుల నిర్వహణలో రాజీ పడకుండా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని ఎస్పీ తెలిపారు.ఎస్కార్ట్ డ్యూటీలలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని



ఆదేశించారు.విధులకు సంబంధించి లేదా వ్యక్తిగతంగా ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, పరేడ్‌తో పాటు అన్ని కార్యక్రమాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా ముందస్తు సన్నాహాలను పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ ఐ లు మహేష్, వలి, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐ లు వీరన్న, ప్రసాద్, కృష్ణ నాయక్ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలిమినేని విద్యా చక్రాలతో... విద్యకు పరుగులు!



**.....విద్యార్థులను ప్రోత్సహించేందుకే విద్యాచక్రం ద్వారా కానుకగా సైకిల్ అందిస్తున్నాం**

**.....మధ్యాహ్న భోజనం దగ్గర నుంచి గరిట, జగ్గు, గుడ్డుపైన కూడా తన పేరు, బొమ్మతో నీచ రాజకీయం చేశాడు.**

**....విద్యార్థులకు సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టం**

**.....చిన్నారులు బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ వెలుతుంటేచూసి బాధ కలిగి నేడు సైకిళ్లు అందిస్తున్నాలి**

**...వైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నాశనం చేశారు..**

**....నాలుగవ రోజు గ్రామీణ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**....వైసీపీ ప్రభుత్వం అమ్మవడి 5500 కోట్లు ఇస్తే కూటమి ప్రభుత్వం....తల్లికివందనం 10,190 కోట్లు అందించాం**

**....30,000 మంది అంగన్వాడీ టీచర్లకు కూడా తల్లికివందనం ఇచ్చాం**

**....ఎస్సార్సీ సంస్థ తరుపున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.... 5కోట్ల రూపాయల ఖర్చుతో 7300 సైకిళ్లు పంపిణీ**





**కళ్యాణదుర్గం జూలై 31 సీమ వార్త సాయంత్రం.**

విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉండి విద్యకు ప్రాధాన్యత కల్పించి వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న గ్రామీణ ప్రాంతాల 9,10 తరగతి, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్న భోజనం పేరును కూడా జగన్ పేరుపెట్టుకుని, చివరికి గుడ్డు, గరిట, జగ్గుపై బొమ్మలు వేయించుకోవడమే కాకుండా పిల్లలకు ఇచ్చే బ్యాగు, పుస్తకాలు, బెల్టు, టై పై కూడా బొమ్మలు వేసుకుని రాజకీయం చేసాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు.లి నేడు నాలుగవ రోజు గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా టీడీపీ మండల, స్థానిక నాయకులు ఎమ్ ఈ ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలసి పాల్గొని సైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అందించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కాడన్నారు.కేవలం అమ్మవడి పథకం ద్వారా కేవలం 5500 కోట్లు అందించారని,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామని హామీ ఇచ్చి నేడు 10,190 కోట్లు కేటాయించి ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్ధత చాటుకున్నారని అందులో కూడా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న 30,000 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించి కూటమి ప్రభుత్వం గొప్ప మనసు చాటుకుందని

తెలిపారు..అంతే కాకుండా గతంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉంచారని అన్నారు..ఎన్నికల ముందు గ్రామాలకు వెళ్లిన సందర్భంలో చాలా చోట్ల విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ రావడం చుసి బాధ కలిగి అనాడే అనుకున్నా విద్యార్థులకు ఏదో ఒక రాకంగా వారి ఇబ్బందులు తొలగించాలని నిర్ణయించుకున్నానని నేడు వారికి సైకిళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు.మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దేశ విదేశాలు తిరిగి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని, మన ప్రాంతంలో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల వెళుతున్నారని, తిమ్మసముద్రం ప్రాంతంలో ఇప్పటికే ఉన్న 1200 ఎకరాలను మరో 3000 ఎకరాలు భూమి తీసుకుని రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేయబోతున్నారని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అంతే కాకుండా ఈ ప్రాంథంలో భూములు ధరలు పెరుగుతాయన్నారు.. బీటీపీ పనులు ఆలస్యం కావడానికి కారణం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం కారణంగా ఆలస్యం అయిందని, దాదాపు15 నెలల కాలంలో ప్రతి ఎకరాను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి పంపామని త్వరలోనే వారికి పరిహారం అందిస్తామని, ముఖ్యమంత్రి ఇప్పటికే ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేసి 2028 నాటికి బీటీపీ పూర్తిచేసేలా ప్రకటించారని తెలిపారు.. కుందుర్పి మండలం వెంకటంపల్లి గ్రామం నుంచి నిజవల్లి గ్రామానికి రోడ్డు వేయించమని ఒక ఇంటర్ అమ్మాయి ఏడ్చి అడిగిందని వెంటనే ఎస్సార్సీ సభ్యులను పిలిచి సమస్య పరిష్కరించాలని సూచించగా ఒక నెలలోపు బస్సులు నడిచేలా రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చానన్నారు.



# న్యాయం కోసం... న్యాయవాదులు ప్రభుత్వానికి వినతి.





పెనుగొండలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ లో వినతి.

**పెనుగొండ జులై 31 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోర్టు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన తెలియజేస్తూ ఆర్డిఓ కార్యాలయం నందు వినతి పత్రాన్ని సమర్పించారు, న్యాయవాదుల సమస్యలను తెలుపుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని, ఎన్నికలలో కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీ మేరకు జూనియర్ న్యాయవాదులకు 10,000 రూపాయలు స్టైపండును 2024 నుంచి అమలు చేయాలని న్యాయ వాదులకు ప్రభుత్వ నిధులతో హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని అర్హత గల బార్ అసోసియేషన్ లో న్యాయవాదులుగా ఉన్నవారికి ఇంటి స్థలాలు ప్రభుత్వ భూమిలో కేటాయించాలని ప్రభుత్వము పెనుకొండ సెషన్స్ కోర్టులో కక్షి దారులకు సత్వర న్యాయం కోసం ఖాళీగా ఉన్న సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర ను మరియు ప్రభుత్వ న్యాయవాదిని టెన్యూర్ పద్ధతిలో వెంటనే నియమించా లని, ప్రజలకు సత్వరం న్యాయం జరిగే విధంగా ప్రభుత్వము చొరవ చూపించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డిఓఅందుబా టులో లేనిచో ఆఫీసు డిప్యూటీ ఎమ్మార్వో దర్బార్ వలికి వినతి పత్రం సమర్పించారు, న్యాయవాది నాగరాజు మాట్లాడుతూ న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరుగు తున్నాయి అని, కొత్తగా న్యాయవాద వృత్తిలో వచ్చిన వారికి ఆదాయం ఉండదు కావున గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరి ఇప్పుడు పదివేలు ఉపకార వేతనం ఇచ్చి వారు వృత్తిలో నిలదొక్కుకు నేందుకు సహకారం ఇవ్వాలని,పల్లెలు నుండి వచ్చిన న్యాయవాదులు కు స్వంత ఇళ్లు సమకూర్చుకోవడం చాలా ఖర్చుతో కూడుకున్నది అని కావున అర్హులకు మార్కెట్ విలువ రేటుకు ఇళ్ల స్థలాలు కేటాయించా లి అని అదే విధంగా పెనుకొండ సెషన్స్ కోర్టులో పబ్లిక్ప్రాసిక్యూటర్ పోస్ట్ 50 కేసులు కన్నా ఎక్కువ ఉంటేనే ఏర్పాటు చేస్తాం అనే కండిషన్ తో నిలుపుదల చేసారు అది సరి కాదనిదాని వల్ల మిగతా కేసుల్లో కక్షీదారులకు సత్వర న్యాయం జరగదు అని,ఎంతో కీలకం అయిన ప్రభుత్వ న్యాయవాది నియజం కూడా 2 సం. లుగా ఖాళీగా ఉంది అని వెంటనే నియమించాలిపై డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ బార్ అధ్యక్షులు నాగరాజు, బార్ అధ్యక్షులు శ్రీనివాసులు, న్యాయ వదిలి అశ్వత్థ నారాయణ, రాజేష్ నాయక్, జావిద్, నాగిరెడ్డి, బాలాజీ, హరీస్ నవీన్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో.... అక్కా తమ్ముడికి ఆత్మీయ సన్మానం





**.....ఉన్నత విద్యతో గౌరవం**

**అమడగూరు, జూలై31 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని గాజులపల్లి గ్రామ సమీపంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ఆధ్వర్యంలో జర్నలిస్టులు సంయుక్తంగా ఓడిచెరువు మండలంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, పార్వతి దంపతుల కుమార్తె పచ్చార్ల హరిత,పచ్చార్ల జయమణికంఠ నాయుడు అక్కా తమ్ముళ్ళను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్ కాలేజీ ప్రిన్సిపాల్స్ లక్ష్మీనరసింహ, కే.శిరీష బాయి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఓడిచెరువు మండలం,తుమ్మలకుంట్లపల్లి గ్రామంలో అంగన్వాడీ బడి (పప్పుల పిండి బడి) నుండి ప్రాథమిక, జిల్లా ఉన్నత పాఠశాలలో చదివి, ఏపీఆర్జేసీ ఎంట్రన్స్ టెస్ట్ ఇంటర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో, పీజీ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ ర్యాంకులు సాధించి కర్నూల్ రాయలసీమ యూనివర్సిటీలో ఎమ్మెసి ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విద్య అభ్యసించిన పచ్చార్ల హరిత పట్టుదల, క్రమశిక్షణ నిదర్శనంగా నిలుస్తోందని కొనియాడారు.అదే బాటలో తమ్ముడు పచ్చార్ల జయమణికంఠ నాయుడు మండలంలోని మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివి, ఏపీఆర్డీసి ఎంట్రన్స్ టెస్ట్ లో 119 ర్యాంక్ సాధించి, నాగార్జు విశ్వవిద్యాలయం అను సంధానంగా ఏకైక నాగార్జున సాగర్ రెసిడెన్షియల్ బాయ్స్ విద్యాలయంలో ప్రవేశించడం అమడగూరు మండల కళాశాలకు శుభపరిణా మన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచిన అక్కాతమ్ముళ్లను సత్కారిస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ సమాజంలో విద్యతో గౌరవం పొందుతారన్నారు. హరిత,జయమణికంఠ ఇరువురు అక్కా తమ్ముళ్ళు ఎలాంటి ట్యూషన్లు,కోచింగులు లేకుండ ర్యాంకులు సాధించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించడం ఒకే కుటుంబంలో ఇరువురికి కల్పించడం అరుదుగా జరుగుతుందని, భవిష్యత్తులో అక్కాతమ్ముళ్ళు శుభ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో గుర్తింపు పొంది ఆదర్శంగా వుండాలని ఆశాభావం వ్యక్తంచేశారు. జర్నలిస్టులు రమణ, గంగాద్రి తదితరులు మాట్లాడుతూ....సహచర పాత్రికేయులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు కుటుంబంలో ఇరువురు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత విద్యను అభ్యసించడం చాలా ఆనందంగా వుందన్నారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన అక్కాతమ్ముళ్ళు(విద్యార్థులకు) ప్రిన్సిపాల్స్ లక్ష్మీనరసింహ,కే.శిరీష బాయి చేతుల మీదుగా పచ్చార్ల హరితక,పచ్చార్ల జయమణికంఠ నాయుడుకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు.

# వేమనారాయణ సేవలు విద్యా రంగానికి చిరస్మరణీయం.

## ......ఘనంగా వీడ్కోలు పలికిన తెలుగుదేశం నాయకులు

**నల్లమల జూలై 31 సీమ వార్త సాయంత్రం.** నల్లమాడ మండలంలోని ఆర్డీటీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ–1) శ్రీ వేమనారాయణ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు శ్రీ సభావత్ సోమ్లా నాయక్, ప్రముఖ వైద్యులు మరియు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు గారు ఎంఈఓ వేమనారాయణ గారిని శాలువాలతో సత్కరించి, పుష్పమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు శ్రీ సభావత్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ నల్లమాడ మండల విద్యా వ్యవస్థ అభివృద్ధిలో ఎంఈఓ వేమనారాయణ గారి సేవలు అనన్య సామాన్యం. దాదాపు పది సంవత్సరాల పాటు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి విశేష కృషి చేశారు. వారి మార్గదర్శకత్వంలో మండల పరిధిలోని అనేక పాఠశాలలు విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకుని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో నల్లమాడ మండలానికి మంచి పేరు తీసుకువచ్చారు.విద్యా రంగంపై అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన ఇలాంటి ఉత్తమ అధికారి పదవీ విరమణ పొందడం విద్యా వ్యవస్థకు ఒక విధంగా తీరని



లోటు. ప్రభుత్వ ఉద్యోగ జీవితం ముగిసినా, వారు అందించిన సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయి.వారి పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము" అని తెలిపారు.అనంతరం డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ఎంఈఓ వేమనారాయణ గారు విద్యా రంగంలో చేసిన సేవలు ఆదర్శప్రాయమని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ నల్లమాడ మండల విద్యా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొట్లో మంజూరెడ్డి, అరవింద్ బాబు, కిరణ్ కుమార్, నరసింహులు, అగ్గి రాముడు, రామచంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయండి

బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అబ్జర్వర్ యనుముల సుధాకర్



**అమరాపురం జూలై 31 సీమ వార్త సాయంత్రం** అమరాపురం మండలంలోని 52 పోలింగ్ బూత్ పరిధిలో త్వరితగతిన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,మడకశిర నియోజకవర్గ అబ్జర్వర్ యనుముల సుధాకర్ లు స్థానిక నాయకులను కోరారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితర సమక్షంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం2 సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అనంతరం మై టిడిపి యాప్ లో డౌన్లోడ్ చేయాలని వారు కోరారు. అమరాపురం మండలంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించడంలో వెనుకబడి ఉన్నందున క్లస్టర్ కన్వీనర్ కో కన్వీనర్లు స్థానిక నాయకులు తక్షణం స్పందించాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఇంటికి కరపత్రికలను అందజేయాలని వారు కోరారు. త్వరలో పింఛన్లు ఇండ్ల మంజూరు కార్యక్రమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, టిడిపి యువ నాయకుడు నాగొవనపల్లి మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, వలస రామ్మూర్తి, డైరెక్టర్ దాదా పీర్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, యువ నాయకుడు వివేక్, బోర్ వెల్ నగేష్, టైలర్ రామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, పంచాయతీ కన్వీనర్ ఎల్ఐసి నాగరాజు, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు

## గోరంట్లకు సత్యసాయి నీళ్లు వస్తేనే....

## శాశ్వత సమస్యకు పరిష్కారం.

మంత్రి కార్యాలయ ఓ ఎస్ డి తో గోరంట్ల టౌన్ సమస్యలపై సిక్స్ మ్యాన్ కమిటీ భేటీ.



**గోరంట్ల జులై 31 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖల మంత్రి సవితమ్మ ఓ ఎస్ డి సుమన జయంతి నీ మంత్రి క్యాంపు కార్యాలయం నందు గోరంట్ల పట్టణం లోని ప్రధాన నీటి సమస్య , ఇతర సమస్యలు పై మంత్రి ఆదేశాల మేరకు పరిష్కరించాలని కోరారు, ప్రధానంగా పార్నపల్లి రిజర్వాయర్ ద్వారా కొత్తచెరువు మీదుగా గోరంట్ల కు పైప్ లైన్ ద్వారా వస్తున్న నీటి సరఫరా యధావిధిగా రాకపోవడం తో నీటి సరఫరా సమస్య పట్టణం లో 20 నుండి 25 రోజులు జరుగుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు,వెంటనే ఎం ఆర్ సి వరకు నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు, దీంతో మంత్రి ఎస్ సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి,త్వరలోనే సమస్యల పరిష్కారానికి విడతల వారిగా ప్రణాళిక మేరకు పరిష్కరిస్తామని తెలిపారు,అలాగే పట్టణం లో నీ వివిధ సమస్యలను తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసులు, ఎంపిడిఓ కమలాబాయి, ఈఓఆర్డి రామకృష్ణ, ఈ ఓ గురు స్వామి,కార్యదర్శి సంజయ్ కుమార్ నాయక్, సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు నాగే నాయక్,గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, నిమ్మల శ్రీధర్, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

## పాత రికార్డ్ లు... డిజిటలైజేషన్ వేగవంతం.

గోరంట్లలో... రెవిన్యూ రికార్డులను పరిశీలించిన పెనుగొండ ఆర్డిఓ ఆనంద్.





**గోరంట్ల జులై 31 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం చేరుకుని కార్యాలయంలోని పాత రికార్డు లను భద్రపరిచిన గదిని, కంప్యూటర్ గది ని తనిఖీ చేశారు. రెవిన్యూ కార్యాలయంలోని పాత రికార్డులను డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని అందరూ భాగంగానే పరిశీలించానని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఆర్ఐ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం
31 జూలై 2026

## అట్లూరు మండలం....
## రెడ్డిపల్లి పంచాయతీలో ఇంటింటికి టిడిపి



**బద్వేల్ జూలై 31 సీమవార్త సాయంత్రం.** బద్వేలు నియోజకవర్గం, అట్లూరు మండలం, రెడ్డిపల్లి పంచాయతీలో అట్లూరు మండలంలోని అన్ని పంచాయతీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో చేపట్టిన సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో ప్రతి నాయకుడు, కార్యకర్త చురుకుగా పాల్గొని మై టీడీపీ అప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి నాయకుడు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రెడ్డిపల్లి పంచాయతీలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గోరంట్ల బాయ్స్ హైస్కూల్‌లో
## స్కౌట్స్ నేమ్ బోర్డు ఆవిష్కరణ

**ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రారంభించిన... హెచ్ఎం ఈశ్వర ప్రసాద్.**



**గోరంట్ల, జూలై 31 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ విభాగానికి సంబంధించిన నేమ్ బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందంతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ స్కౌట్స్ ట్రూప్, స్వామి వివేకానంద స్కౌట్స్ ట్రూప్ పేర్లతో రెండు స్కౌట్స్ ట్రూప్‌లు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ రెండు ట్రూప్‌లలో సుమారు 50 మంది విద్యార్థులు స్కౌట్స్ శిక్షణ పొందుతూ క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సేవా దృక్పథం, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో స్కౌట్స్ ఉద్యమం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్కౌట్స్ మాస్టర్లు బాబు నాయక్, అజీమ్ భాష, విద్యార్థులు పాల్గొన్నారు.

## తనకల్లు కస్తూరిబా స్కూల్‌ను సందర్శించిన....
## రాష్ట్ర ఏజీసీడీవో సుధాలక్ష్మి.




**తనకల్లు, జులై 31 సీమ వార్త సాయంత్రం** సత్యసాయి జిల్లా తనకల్లు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను రాష్ట్ర ఏజీసీడీవో శ్రీమతి సుధాలక్ష్మి జిల్లా ఏజీసీడీవో అనిత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముందుగా ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న విద్యాశక్తి కార్యక్రమం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుకావాల్సిన అవసరాన్ని రాష్ట్ర ఏజీసీడీవో వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై పట్టు పెంపొందించేందుకు ప్రతిరోజూ ఇంగ్లీష్ పదాలు, వాక్య నిర్మాణం, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అత్యంత అవసరమని, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేసి విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని ఆమె సూచించార అనంతరం విద్యార్థులతో మాట్లాడిన సుధాలక్ష్మి గారు, కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం, మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, ప్రభుత్వ లక్ష్యం కూడా ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడమేనని పేర్కొన్నారు. ఆమె ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. పాఠశాలలో వినూత్నంగా అమలు చేస్తున్న అసెంబ్లీ కార్యకలాపాలను పరిశీలించిన రాష్ట్ర ఏజీసీడీవో, వాటిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల పరిశుభ్రత, క్రమశిక్షణ, నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వరుసగా 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ నాణ్యమైన విద్యను అందించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ తనకల్లు ప్రిన్సిపాల్ కె. అమీదాబీ,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురం వన్‌టౌన్ సీఐని
## సస్పెండ్ చేయాలని తహసీల్దార్‌కువినతి



**అమరాపురం జూలై 31 సీమవార్త సాయంత్రం** హిందూపురం వన్‌టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడును విధుల నుంచి సస్పెండ్ చేసి, ఆయనపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అమరాపురం మండల దళిత నాయకులు శుక్రవారం అమరాపురం తహసీల్దార్ హనుమంతుకి వినతి అందించారు. ఈనెల 27న హిందూపురంలో ప్రైవేట్ ఆసుపత్రిలో రమ్యశ్రీ అనే మహిళ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందినట్లు ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది శివరామకృష్ణ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన సీఐ రాజగోపాల్ నాయుడు, మృతురాలి బంధువులు మరియు అక్కడ ఉన్న వారితో దురుసుగా ప్రవర్తించడంతో పాటు, న్యాయవాది శివరామకృష్ణను అవమానకరంగా సంబోధించి, ఆయన చొక్కా పట్టుకుని లాగడమే కాకుండా బూటుకాలితో తన్నారని వినతిపత్రంలో ఆరోపించారు. అందువల్ల సీఐ రాజగోపాల్ నాయుడుపై సమగ్ర విచారణ జరిపి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి, విధుల నుంచి సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు కెంచప్ప, అమరాపురం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శివకుమార్, ఉదుగూరు నాగరాజు, , బరుగూరప్ప, ఉప్పార్లపల్లి శివన్న, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## పురం లో...అల్లు రామలింగయ్య వర్ధంతి వేడుకలు.



**22వ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ.....**

**ఏఏఎఫ్ఎ రాష్ట్ర సెక్రెటరీ బాబు**



**హిందూపురం జులై 31 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పద్మశ్రీ అల్లు రామలింగయ్య 22వ వర్ధంతి సందర్భంగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి బాబు, ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లు రామలింగయ్య కు నివాళులర్పించారు. అనంతరం అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి బాబు మాట్లాడుతూ పద్మశ్రీ అల్లు రామలింగయ్య తెలుగు సినిమా పరిశ్రమంలో విభిన్న పాత్రలు పోషించి ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ తో సత్కరించిందని గుర్తు చేసుకున్నాడు. కార్యక్రమంలో హిందూపురం అల్లు అర్జున్ ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్త్రీల ఉచిత వైద్య చికిత్స శిబిరం

**రోటరీ క్లబ్ ధర్మవరం మిడిల్ టౌన్, మరియు గండికోట హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో.**



**ధర్మవరం జూలై 31 సీమ వార్త సాయంత్రం.** చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 02/08/2026 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్త్రీలకు కన్సల్టెంట్ అబీస్ట్రీషియాన్ అండ్ గైనకాలజిస్ట్ సంతాన సౌభాగ్యం గర్భకోశ వ్యాధులకు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ స్త్రీ సమస్యలకు పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తామని అదేవిధంగా అన్ని రకాల జబ్బులకు మందులు ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. అదేవిధంగా ఉచిత వైద్య శిబిరమునందు జనరల్ ఫిజీషియన్ దయా లెటాలజిస్ట్ బిపి,షుగర్ థైరాయిడ్,విష జ్వరాలు, పురుగుల మందుకు,పాము కాటు తేలుకాటు గుండె జబ్బులు పక్షపాతం వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడునని, మరియు మా హాస్పిటల్ నందు ఈ హెచ్ ఎస్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని గండికోట హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎంబిబిఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం గండికోట హాస్పిటల్ వారిచే, మరియు రోటరీ క్లబ్ ధర్మవరం మిడ్ టౌన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.జయసింహ, సెక్రెటరీ ఎం.చంద్రశేఖర్, ట్రెజరర్ కె. పెద్దారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసరెడ్డి, క్యాంపు నిర్వహకులు సోలిగాళ్ళ వెంకటేశులు, ఎస్. ప్రసన్నకుమార్ కె. నరేంద్ర రెడ్డి కొండయ్య, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## నాన్న నీ జ్ఞాపకం నా మదిలో పదిలం...
## నీ పేరిట గోశాలకు సాయం

**జీఎం. మోహన్‌రావు జయంతి నాడు శ్రీ మారెమ్మ దేవి గోశాలకు రూ.25 వేల విరాళం**

**తండ్రి పేరిట సేవా కార్యక్రమాలు చేసిన....జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సినీ నిర్మాత జి.ఎం సురేష్.**





**గోరంట్ల జూలై 31 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణ సమీపంలోని గుమ్మయ్యగారిపల్లి శ్రీ మారెమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ మారెమ్మ దేవి గోశాలకు కీర్తిశేషులు జీఎం. మోహన్‌రావు జయంతి సందర్భంగా ఆయన కుమారుడు, శ్రీ సత్యసాయి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జీఎం. సురేష్ రూ.25 వేల విరాళాన్ని అందజేశారు.శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గోశాల నిర్వహణ జరుగుతున్న సందర్భంగా ఈ విరాళాన్ని స్వీకరించారు. అనంతరం ట్రస్ట్ తరఫున జీఎం. సురేష్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. దేవిరాజు స్వామి మాట్లాడుతూ, గోశాల నిర్వహణకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. జీఎం. మోహన్‌రావు జయంతి సందర్భంగా ఆయన కుమారుడు జీఎం. సురేష్ గోశాలకు అందించిన రూ.25 వేల విరాళం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గోమాతల సంరక్షణ, పోషణ కోసం సమాజంలోని దాతలు ఇలాగే ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. గోశాలకు ఆర్థిక సహాయం అందించిన జీఎం. సురేష్‌కు శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాము, పుటక శంకర్, రామ్మోహన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి నీళ్లు లక్ష్యం కోసమే....
## కొత్త నీటి ట్యాంకులు.

**గుమ్మయగారి పల్లిలో రూ, 49.90 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నాంది.**

**మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.**

**హాజరైన...హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్.**





**గోరంట్ల జులై 31 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లి గ్రామం లో ఓవర్ హెడ్ ట్యాంక్ కు రూ,49.90 లక్షల అంచనా వ్యయంతో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,5 మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవి నాయక్, గంగాధర్,సింగల్ విండో డైరెక్టర్ నబిరసూల్,బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ. గుమ్మయ్యగారి పల్లి నాయకులు హరి హనుమోలు, ప్రకాష్ అనుమోలు, కురువ శంకరప్ప, సీనియర్ లీడర్ నాగరాజు, పనిరాజు, డీలర్ సురేంద్ర, ఇతరులు,,స్టోర్ డీలర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు,కూటమి నాయకులు,కార్యకర్తలులి పాల్గొన్నారు.

## వైఎస్ ఆనంద్‌రెడ్డికి...
## వీఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఘన నివాళి.



**బద్వేల్ జూలై 31 సీమవార్త. సాయంత్రం.** మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వరుసకు పెదనాన్న, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సొంత పెదనాన్న అయిన వైఎస్ ఆనంద్‌రెడ్డి (87)గురువారం వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో పులివెందులలో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి,బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి పులివెందులలోని ఆయన స్వగృహానికి చేరుకుని దివంగత వైఎస్ ఆనంద్‌రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881